

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

04 జులై 2025 పేజీలు : 08




# రొట్టెల పండుగకు ఏర్పాట్లు ముమ్మరం

## ముస్తాబైన బారా షాహీద్ దర్గా - ముందుగానే ప్రారంభమైన రొట్టెల మార్పిడి కార్యక్రమం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

మతసామరస్యానికి ప్రతికైన బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు ముస్తాబైంది. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బారా షహీద్ దర్గాలో నిర్వహించే రొట్టెల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. కోరిన కోర్కెలు తీరుతుండడంతో ఏడాదికి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోంది. దీంతో అధికారులు, ప్రజాప్రతి నిధులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 6వ తేదీ నుంచి పదో తేదీ వరకు జరిగే ఈ పండుగపై ఇప్పటికే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగరపాలక సంస్థ అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అలాగే రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, అధికారులతో కలిసి దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై తగు సూచ నలు ఇచ్చారు. బారాషాహీద్ దర్గా వద్ద ఇప్పటికే అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా దర్గా ప్రాంగ ణంలో తగు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వర్ణాల



చెరువు ఘాట్ వద్ద కూడా ఏర్పాట్ల పనులు ముమ్మరమయ్యాయి. దీంతో పలు ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు స్వర్ణాల చెరువు వద్ద గురువారం ముందుగానే రొట్టెల మార్పిడి కార్యక్రమం చేపట్టారు. ఎటు చూసినా స్వర్ణాల చెరువు వద్ద జనాలతో సందడి నెలకొంది. ఇప్పటికే పార్కింగ్ సంబంధించి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాది ప్రజలు విచ్చేసే రొట్టెల పండుగకు మంత్రి నారాయణ పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నారు. చరిత్రలో నిలిచి పోయి విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పడం జరిగింది. దీంతో దర్గా ప్రాంగణంలో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు దర్గా ప్రాంగణంలో చేసి ఉండడంతో భక్తులు పెద్ద సంఖ్య లో రానున్నారు. భక్తులకు అవసరమైన తాగునీటి వసతి, మరుగుదొడ్లు

-మిగతా 2లో





## ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నెల్లూరు బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షించారు.

02

# రాష్ట్రాభివృద్ధి.. ప్రభుత్వ ధ్యేయం

- సుపరిపాలనలో 'తొలి అడుగు'లో మంత్రి ఆనం
- చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి ఆనం
- షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి
- చేజర్లలోని పెద్ద చెరువు ఆధునీకరణ పనులకు రూ.1.25 కోట్లతో శంకుస్థాపన



చేజర్ల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేజర్లలో సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమానికి మంత్రి ఆనం హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ

-మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే సీఎం లక్ష్యం

- ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు అందించారు
- పండగ వాతావరణంలో సుపరిపాలనలో 'తొలి అడుగు'
- ఉదయగిరిలోని దిలావర్ భాయ్ వీధిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- టీ షాప్‌లో 'టీ' తాగి యోగక్షేమాలు తెలుసుకున్న నేతలు
- కూటమి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించిన ఎంపీ, ఎమ్మెల్యే



ఉదయగిరి, మేజర్‌న్యూస్ :

ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఉదయగిరి పట్టణంలోని దిలావర్ భాయ్ వీధిలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి

-మిగతా 2లో

## ఇరిగేషన్ పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలోని మేజర్ ఇరిగేషన్ పనుల పురోగతిపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె నివాసంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మలిదేవి డ్రైన్, ముదివర్తిపాళెం కాజ్‌వే నిర్మాణాల ప్రాధాన్యతలను ఆమె వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్ళ తరబడి నిర్మాణంలో వున్న మలిదేవి డ్రైన్ ఆధునీకరణ, ముదివర్తి - ముదివర్తిపాళెం కాజ్‌వే నిర్మాణాల పురోగతిని ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. మలిదేవి ఆధునీకరణ పనులలో జాప్యం కారణంగా కోవూరు నియోజకవర్గ రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె అధికారులకు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కాలపరిమితిలోపు మలిదేవి డ్రైన్ ఆధునీకరణ మరియు ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇరిగేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ నాయక్, డ్రైనేజ్ ఈఈ శ్రీనివాసులు, డీఈలు విజయభాస్కర్ రెడ్డి, పెంచలయ్య, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి ప్రారంభించారు. స్థానిక పెద్ద చెరువు (గ్రామ కొలను) రూ.1.25 కోట్ల ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపిలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలిఅడుగు పూర్తి చేసుకుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విసిగి వేసారిన ప్రజలకు ఎన్డీఏ కూటమి ఒక వెలుగుదివ్వెలా కనిపించిందని, అత్యధిక మెజార్టీతో 164 స్థానాలు అందించి కూటమి ప్రభుత్వాన్ని అద్వితీయంగా ఆశీర్వదించారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజల ఆస్తులు కాజేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని, గత ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలను అందించామన్నారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని, ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 27,124 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు 13 వేల రూపాయల చొప్పున మొత్తం 35 కోట్ల 26 లక్షల 12 వేల రూపాయలు జమ చేశామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని, పేదల సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. సిమెంట్ రోడ్లు, సైడ్ కాలవలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో 369 సీసీ రోడ్ల పనులను రూ.22.59 కోట్లు నిధులు వెచ్చించి నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే చేజర్లలోని 16వ శతాబ్దానికి చెందిన చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తామని, అంచనాలు, డిజైన్లు రూపొందించామని అధికారులను ఆదేశించామన్నారు. అలాగే పెరుమాళ్లపాడులోని నాగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంకల్పించామన్నారు. ప్రతి గడపకు వెళ్లి ఈ ఏడాదిలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని, ప్రజలకు చెప్పిన పనే చేసుకుంటూ పోతున్నామన్నారు. ఇంకా ఏం కావాలో అడిగి చేయబోతున్నామని, ఇదే సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, టిడిపి సీనియర్ నాయకులు రావి పెంచల రెడ్డి, సోమశిల ప్రాజెక్టు అధ్యక్షులు వేలూరు కేశవ చౌదరి, కిమ్స్ హాస్పిటల్ అధినేత తాళ్లూరు గిరి నాయుడు,రావి లక్ష్మి నర్సారెడ్డి, సొసైటీ అధ్యక్షులు బి.వీర రాఘవరెడ్డి,చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు,బిజెపి మండల అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, బట్టల కిష్టయ్య, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే సీఎం లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*





వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వారికి ప్రభుత్వంలో పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు పొందిన వృద్ధులను, తల్లికి వందనం పడిన మహిళలను వారు పలకరించారు. ఏడాది కాలంలో సాధించిన ప్రగతిపై కరపత్రం అందించారు. పలువురు విద్యుత్ సమస్య, ఇంటి సమస్యలు ప్రస్తావించగా.. వెంటనే నోట్ చేసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలపుడు ఇంటింటి ప్రచారం సాధారణమని, కానీ ఎలక్షన్లు పూర్తయి గెలిచిన ఏడాది తర్వాత మళ్లీ ప్రజల్లోకి వెళ్లడం సాధారణ విషయం కాదన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్లే ఈరోజు ఇంటింటి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా స్థానికంగా ప్రజలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తెలుస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఎన్నో కుటుంబాలలో వెలుగులు నిండాయని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంత మందికి తల్లికి వందనం కింద 15000 అందించారన్నారు. దేశంలోనే అత్యధికంగా నాలుగు వేలు పెన్షన్ ఇస్తూ వృద్ధులను వితంతువులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు రహదారి సమస్యను ప్రస్తావించగా ఎంపీ లాడ్స్ కింద నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద ఇంటింటి ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు. తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి రైతులకు 20 వేలు అందించే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు, రాబోయే రోజుల్లో యువతకి 20 లక్షల మందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తారన్నారు. లోకేష్ పలు పెద్ద పెద్ద కంపెనీలు తెస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు.

ఇంటింటి ప్రచారంలో భాగంగా దిలావర్ భాయ్ వీధిలో ఉన్న చెక్క నగిసి కేంద్రాన్ని ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే సురేష్ ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్‌తో, అందులో పని చేస్తున్న మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారు చేస్తున్న కళాకృతులను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న, మైనార్టీ నాయకుడు రియాజ్, నాయకులు బొజ్జ నరసింహులు, శ్రీనివాసులు, పాముల రమణయ్య, నల్లిపోగు రాజా, ఓబుల్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులు, తుమ్మల కిరణ్, సందాని తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు ఏర్పాట్లు ముమ్మరం



*(మొదటి పేజీ తరువాయి)*

ఏర్పాటు చేశారు. బారా షాహిద్ దర్గా పండుగలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శానిటేషన్ విభాగం ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించాలని కమిషనర్ నందన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సూపర్‌వైజర్‌లకు సూచించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. రొట్టెల పండుగకు ముందుగానే భక్తులు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పలు ప్రాంతాల నుంచి వస్తున్నందంతో అక్కడ ఏర్పాట్లను బరాషహీద్ దర్గా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. దీంతో దర్గా ప్రాంగణంలో ముందుగానే సందడి నెలకొంది.

### రొట్టెల పండుగ

## ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నెల్లూరు బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాలను, పోలీస్ కంట్రోల్ రూమ్, వాహన పార్కింగ్ ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను స్వయంగా సందర్శించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు టౌన్‌కు చుట్టుపక్కల ఉన్న మార్గాల నుండి వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశం ఉండేటట్లు ఏర్పాటు చేయాలని, దర్గా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్గా మెయిన్, ఘాట్ ఏరియా, రొట్టెలు మార్పిడి చేసే ప్రదేశాలను పరిశీలించి బారికేటింగ్ ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. అదేవిధంగా కేవీఆర్ జంక్షన్, బట్వాడిపాలెం, పొదలకూరు రోడ్డు జంక్షన్, జిజిహెచ్‌లోని పార్కింగ్ స్థలాలను స్వయంగా పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, రద్దీకి తగ్గట్టుగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ డిఎస్పి సింధు ప్రియా, పలువురు సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూల్చి వేశారని ఫిర్యాదు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తాను నివాసం ఉంటున్న ఇంటిని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి కూల్చివేశారంటూ పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఖాజా బీ ఉంటున్న రేకుల ఇల్లు నిర్మించిన స్థలం తమదంటూ అదే గ్రామానికి చెందిన బొర్రా పరమేశ్వర్ రెడ్డి మరో ఇద్దరితో కలిసి కూల్చివేశారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మేరకు పొదలకూరు ఎస్సై షేక్ మహమ్మద్ హనీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఐద్వా నెల్లూరు నగర మహాసభలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నెల్లూరు నగర 16వ మహాసభలు 16 డివిజన్ గుర్రాలు మడుగు సంఘం ప్రాంతంలో కామ్రేడ్ జక్కా పార్వతమ్మ నగర్, కామ్రేడ్ షేక్ బిబి జాన్ ప్రాంగణంలో గురువారం ఉదయం జరిగాయి. ముందుగా మహిళా సంఘం నగర అధ్యక్షురాలు ఎన్‌వి సుబ్బమ్మ ఐద్వా జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మలు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అఘాయిత్యాలు హత్యలు తీవ్రతరమయ్యాయని అన్నారు. దళిత మహిళలు, ముస్లిం మహిళలను వివస్త్రలను చేసి అనేక ప్రాంతాలలో అత్యాచారాలు హత్యలు బహిరంగంగా మతోన్మాద మూకలు చేస్తున్నాయని అన్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయిందని అన్నారు. వీటి పట్ల కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ పరోక్షంగా బలపరుస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన మద్యం పాలసీ పేరుతో మద్యాన్ని ఏరులై పారిస్తున్నదని అన్నారు. ఫలితంగా అనేక కాపురాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని ప్రచార ఆర్భాటాల తప్ప ఫలితం శూన్యమని అన్నారు. సూపర్ సిక్స్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. పొదుపు మహిళలకు ఆర్థిక చేయూతనందించడంలో పూర్తిగా కూటమి ప్రభుత్వం విఫలమైనదని అన్నారు. వడ్డీ మాఫీ రుణమాఫీ అమలు చేయడం లేదని అన్నారు. వివిధ రకాల యాప్ల సర్వేల పేరుతో పొదుపు మహిళలపై తీవ్ర పనిభారం మోపారు అని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు దాడులు పెరిగాయని అన్నారు. పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వడంలో పూర్తి వివక్షత కొనసాగుతున్నదని అన్నారు. వీటన్నిటి పరిష్కారం కోసం భవిష్యత్తులో నెల్లూరు నగరంలో మహిళలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.శివకుమారి, రూరల్ అధ్యక్షులు వరలక్ష్మి, నెల్లూరు నగర నాయకులు కే.సంపూర్ణమ్మ, టీ.భాగ్యమ్మ, షేక్ నాజున్ని, ఆదిలక్ష్మి, మహమ్మదా, షాహిన్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రజిని, కామాక్షమ్మ, మహిళా సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన వైద్యాధికారిణి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా గురువారం స్థానిక ఏపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఆమె విద్యార్థినిలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె వారినుద్దేశించి ప్రసంగించారు. సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఏదేని అనారోగ్యసమస్యలు రాగానే వెంటనే తమ హాస్పిటల్‌కు వచ్చి వైద్యసేవలు పొందాలని ఆమె సూచించారు. ఆరోగ్యం, పరిశుభ్రతపట్ల ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. అనంతరం ఆమె పాఠశాల పరిసరాలను, హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థినిల భోజనం నాణ్యతను పరిశీలించారు. బాత్‌రూములు, టాయిలెట్‌లను పరిశీలించారు. వంటగదిలో పాలు, కోడిగ్రుడ్లు తదితర నిల్వలను కూడా ఆమె నిశితంగా పరిశీలించారు. హాస్టల్‌లో వసతులు అన్నీ బాగున్నాయని డాక్టర్ అస్మా సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ బాగుందన్నారు. పరిసరాల పరిశుభ్రత మెరుగ్గా ఉండేలా పర్యవేక్షిస్తుండాలని, విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని ఆమె అధ్యాపకులకు సూచించారు. విద్యార్థినిలకు హ్యాండ్‌వాష్ గురించి వివరించారు. విద్యార్థినిలకు వారానికొకదపా అవగాహన కల్పిస్తామని, అనారోగ్య సమస్యలుంటే ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలకు సమాచారమివ్వాలని, అవసరమైతే వైద్యశిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తామని డాక్టర్ అస్మా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఎంపిహెచ్‌ఎస్(ఎఫ్) యు.పార్వతమ్మ, ఎంపిహెచ్‌ఏ(ఎం) జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎం షేక్ సుబానిబేగమ్, ఆశాకార్యకర్తలు వి.ధనలక్ష్మి, డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దశల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాలు : ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మర్రిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి అన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని రామానాయుడుపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేసినటువంటి వాగ్దానాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశల వారీగా అమలు పరుస్తున్నారని వివరించారు. మొట్టమొదటిగా పెన్షన్ల పెంపు పథకాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబుకే సాధ్యమైంది అన్నారు. ఆ తరువాత ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో నిలిచారన్నారు. రాబోయే అతి కొద్ది రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ లాంటి పథకాలను అమలు పరిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం గ్రామ టీడీపీ నాయకులతో కలిసి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పరిమి గోవిందయ్యనాయుడు తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చిన కర్నాటి రోహిత్ దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం నందు గురువారం స్వర్గీయ కర్నాటి అనురాధ వారి జ్ఞాపకార్థంగా కుమారుడు కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ దంపతులు కావలి పట్టణంలో పేదలు నివసిస్తున్న బుడంగుంట గిరిజన కాలనీలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకులు సురేంద్ర ఆధ్వర్యంలో పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. మా తల్లి గారైన కర్నాటి అనురాధ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. మా తల్లి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. మా తల్లి మధ్య లేకపోవడం చాలా దుఃఖంగా ఉందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా తల్లి అనురాధ పేరు మీద పేదలకు అన్నదాన కార్యక్రమం వస్త్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో కావలియడవల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ టిడిపి నాయకులు ఏలూరు మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ సభ్యులతో ఇంటింటా తిరిగి ఏడాదిలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపై వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వంగవీటి విగ్రహ ఆవిష్కరణ విజయవంతం



**కావలి, మేజర్‌న్యూస్ :** బుధవారం కావలి పట్టణంలో స్వర్గీయ మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్‌లో ఉన్న వంగవీటి మోహన రంగా కాంస్య విగ్ర ఆవిష్కరణ విజయవంతం అయిన సందర్భంగా కావలి రంగ విగ్రహ వ్యవస్థాపకులు గురువారం కావలి ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్న కావలి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఘనంగా విగ్రహ వ్యవస్థాపకులు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అహంకారం తగ్గించుకుంటే మంచిది

## ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ.. రామిరెడ్డి కావలి నియోజకవర్గం ప్రజలకు భరోసా కల్పిస్తానంటూ తెలుగుదేశం పార్టీ ప్రజలను అబద్ధాలు చెప్పి అందలం ఎక్కిన విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలిసినదే అని అందులో కావలి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన మీరు అభివృద్ధి చేయాలే కానీ అహంకారమైన మాటలతో మాట్లాడితే ఎవరు ఊరికే ఉండరని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని అలాగే కావలి అభివృద్ధిని గాలికి వదిలేసి మా నాయకుల మీద మా కార్యకర్తల మీద సోషల్ మీడియా వ్యక్తుల మీద అక్రమ కేసులు పెట్టడంలో దృష్టి పెట్టడం సాలించండి ఆ దృష్టి ఏదో కావలి నియోజకవర్గం అభివృద్ధిపై పెట్టమని తెలిపారు. అలాగే మీరు కావలి నియోజకవర్గంలో ఎన్నికైన రోజు నుండి 120 ఎకరాల భూమిని కబ్జా చేశారని మాట్లాడిన మీరు మరి ఇప్పుడు ఎందుకు మీరు మౌనంగా ఉన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలని తెలిపారు. ఇంకా మాట్లాడాలంటే చాలా ఉన్నాయని వాటి గురించి త్వరలోనే మాట్లాడి కావలి పట్టణ ప్రజలకు వివరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న మహారాష్ట్ర వాసి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే రోడ్డు మార్గంలో గోపాలపురం వద్ద గురువారం మహారాష్ట్రకు చెందిన అనిల్ జాలే అనే యువకుడు ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. జీవనభృతి కోసం వచ్చి ప్రాణాలు తీసుకున్నారు. కృష్ణపట్నం కోర్టు గేటు సమీపంలో రోడ్డుపై పడుకుని ఉండగా వస్తున్న వాహనం ప్రమాదవశాత్తు తొక్కింది. చావు బతుకులతో లేచి పరిగెత్తుకుంటూ సమీపంలో గుంట వద్దకు వెళ్లి పడిపోయారు. భయానికి లోనై తీవ్ర రక్తస్రావంతో ప్రణాలు కోల్పోవడం జరిగింది. స్థానిక ఎస్ఐజేపీ శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలం పరిశీలించి వివరాలు నమోదు చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

# ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు చెప్పండి

## బూత్ కన్వీనర్లకు మండల పార్టీ అధ్యక్షులు నీలం సూచన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సరం పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు తెలియపరచాలని మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ బూత్ కన్వీనర్లకు సూచించారు. గురువారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను మండల పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. అవగాహన కార్యక్రమానికి బూత్ కన్వీనర్లు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కరపత్రాలను ప్రతి ఇంటికి పంచిపెట్టి వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలని మండల పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. సంవత్సరం పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సాధించిన ప్రగతి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు షేక్ షఫీ ఉల్లా, అక్కయ్య గారి ఏడుకొండలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# దగదర్తి వైసీపీ మండల కన్వీనర్‌గా మహేష్ నాయుడు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం మండల కన్వీనర్ తాళ్లూరు ప్రసాద్ నాయుడు స్వరూపారాణి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో అధిష్టానం వైయస్సార్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. వారి స్థానంలో మండల కన్వీనర్‌గా నియమించుటకు దగదర్తి మండలంలో ఉన్న ఎంపీటీసీలు తాళ్లూరి సరస్వతమ్మ కుమారుడు తాళ్లూరు శేఖర్ నాయుడు వెలుపోడు ఎంపీటీసీ సభ్యురాలు మద్దెల రాజా భర్త మద్దెల దయాకర్, దామవరం ఎంపీటీసీ వట్టికాళ్ల తిరుపతి యాదవ్ కుమారుడు మాధవ తదితరులు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశమై మండల కన్వీ నర్‌గా నియమించుటకు సమీక్షా సమావేశం నిర్వహించి వారందరూ కలిసి వెలినని మహేష్ నాయుడును పేరును ఏకగ్రీవంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ అంగీకారాన్ని అధిష్టానానికి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పంపించారు. దగదర్తి మండలానికి నూతన వైఎస్ ఆర్సిపి కన్వీనర్గా మహేష్ నాయుడు ఎన్నికవడం ఖాయమని తెలిపారు.

# వెంకట్రావుపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వవార్డులోని వెంకట్రావుపల్లిలో గురువారం మున్సిపల్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పతి ఇంటికెళ్ళి తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి, ప్రజలకందిస్తున్న సంక్షేమఫలాలు, పరిష్కరిస్తున్న సమస్యలు గురించి ప్రజలకు వివరించడంతోపాటు ఆ వివరాలతో కూడిన కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇప్పటికే ఈఏడాదిలో అమలుచేసిన ఎన్నికలనాటి హామీలైన పెన్షన్‌పెంపు, ఉచితంగా గ్యాస్‌సిలిండర్లు, విద్యార్థులకు తల్లికివందనం నగదు జమ తదితరాలను వివరించారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ, వచ్చేనెల 15నుండి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం, అనంతరం ఆడబిడ్డనిధి అమలు చేయనున్నామని ఆయన ప్రజలకు వివరించారు. ఇంటింటా ఏదేని సమస్యలున్నాయని అని అడిగి తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్డు, డ్రైన్ సమస్యలను మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళిఈసమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గడపగడపకు వెళ్ళి కరపత్రాలందజేసి ప్రభుత్వ పథకాలు పొందుతున్నా రాలేదా అని అడిగి తెలుసుకోవడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అయిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు : ఎమ్మెల్యే రామకృష్ణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు దేవవేమూరు (కట్టుబడి పల్లి) కలిచేడు గ్రామపంచాయతీలో గడపగడపకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో రవీంద్రబాబు, కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, కారణం శ్రీనివాసులు నాయుడు, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే సుపరిపాలన : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సుపరిపాలన సాధ్యమైందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం నారికేల్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తెలియజేసి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అనేక పరిశ్రమలు నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చి వేశారని ఫిర్యాదు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తాను నివాసం ఉంటున్న ఇంటిని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి కూల్చివేశారంటూ పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఖాజా భీ ఉంటున్న రేకుల ఇల్లు నిర్మించిన స్థలం తమదంటూ అదే గ్రామానికి చెందిన బొర్రా పరమేశ్వర్ రెడ్డి మరో ఇద్దరితో కలిసి కూల్చివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పొదలకూరు ఎస్సై షేక్ మహమ్మద్ హనీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- భక్తులకు 24/7 నిరంతర విద్యుత్ సరఫరా..
- దర్గా సేవలో 15 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్, 22 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మరో 150 మంది ఓ అండ్ ఎం సిబ్బంది.
- దర్గా ఆవరణలో విద్యుత్ శాఖ స్టాల్ ఏర్పాటు
- భక్తులు విద్యుత్ పరంగా ఏ సమస్య ఉన్న తెలుపవచ్చు
- విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరు వేలూరి విజయన్





**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** బారా షాహిద్ దర్గా నందు ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు రొట్టెల పండుగ జరుగుతుంది కావున రొట్టెల పండుగకు విచ్చేయుచున్న భక్తులకు నిరంతర మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీరు వేలూరి విజయన్ తెలిపారు. గురువారం బార షాహిద్ దర్గాను సందర్శించిన ఆయన దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలు.. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచనలు మేరకు దర్గాలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు నాలుగు 315 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్స్, ఒక 250 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్స్, అయిదు 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 125 కెవిఏ డిపార్ట్మెంటల్ జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 2500 కెవిఏ సామర్థ్యంతో నిరంతర విద్యుత్ కు అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్ఈ తెలిపారు. గత 10 రోజుల నుంచి ఐఈ సెక్షన్ సిబ్బంది దర్గాలో పనులు చేస్తున్నారని తెలిపారు. అలాగే షాపులు పెట్టుకునే వాళ్లు ఖచ్చితంగా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపాము. ప్రతి షాప్ ఎర్తింగ్ చేసుకున్నారా లేదా అని షాప్ షాప్ పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ ఐదు రోజులు విద్యుత్ సిబ్బందికి మూడు షిఫ్ట్ లతో డ్యూటీలు వేసామని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు ఒక షిఫ్ట్, సాయంత్రం 5 నుంచి రాత్రి 10 వరకు ఒక షిప్టు, రాత్రి 10 నుండి మరుసటి రోజు ఉదయం 8 వరకు ఒక షిఫ్ట్ మూడు షిఫ్ట్‌గా డ్యూటీలు వేసావని ఒక్కొక్క షిఫ్ట్ లో ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక అసిస్టెంట్ ఇంజనీరు తోపాటు నలుగురు విద్యుత్ సిబ్బంది ఉంటారని.. అలాగే రాత్రి కూడా అదే విధంగా ఉంటారని, సాయంత్రం పీక్ లోడ్ అందరూ లైటింగ్ ఉపయోగిస్తారు కాబట్టి ఆ పీక్ లోడ్‌లో అదనంగా ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్స్ తోపాటు ఎనిమిది మంది సిబ్బందిని అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్టాల్ నందు రిసెప్షన్ కౌంటర్ ఓపెన్ చేస్తున్నామని, అక్కడ కూడా ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ఒక జూనియర్ ఇంజనీరు ఇద్దరు స్టాఫ్ ఉదయం 9 నుంచి సాయంత్రం 6వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆయన విద్యుత్ సంస్థ ఆర్థిక పురోగతి సాధించాలని, సంస్థ ఉద్యోగులు సుఖసంతోషాలతో మంచి ఆరోగ్యంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ 5రోజులు ఐఈ సెక్షన్ సిబ్బంది అంత దర్గా ప్రాంగణంలోనే ఉండాలని ఆదేశాలు జారీచేశారు. విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరాలో ఎటువంటి చిన్న అంతరాయం కూడా కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కింగ్ స్థలాలలో మరుగుదొడ్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, పార్కింగ్ స్థలాలలో ఏర్పాటుచేసిన మరుగుదొడ్ల నిర్వహణ ను నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్య వేక్షణలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతా లలో రొట్టెల పండుగ సందర్భంగా విచ్చేసే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటుచేసిన స్థలాలను, బయో టాయిలెట్లను కమిషనర్ గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాలలో మరుగు దొడ్ల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిం చాలని, ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా వాటిని శుభ్రం చేయాలని కమిషనర్ సూచించా రు. దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే తీరం లో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా నిరంతరం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం, రొట్టెలు మార్చుకునే నీళ్లలో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించడం, పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు తగ్గ విధంగా మరుగుదొడ్లను నిరంతరం శుభ్రం గా ఉంచడం, అన్ని ప్రాంతాల్లో నిరంతరం మంచినీటి సదుపాయం కల్పించడం వంటి చర్య లను క్రమం తప్పకుండా షిఫ్టుల వారీగా సిబ్బంది అందరూ చేపట్టాలని కమిషనర్ సూచించారు.




## రాపూరులో ఛాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు, క్రమశిక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ బాబు సూచనలతో గురువారం వెంకటగిరి నియోజకవర్గం రాపూరు మండలంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జనసేన మండల నాయకులు నివాస్ సర్వేపల్లి ఆధ్వర్యంలో ఛాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని వాళ్ళ గ్రామంలో ఉన్న సమస్యలు, స్థితి గతులు గురించి, రాబోవు రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి కావాల్సిన సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ పులగల, కూకటి రఘు, జనసైనికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాన్ని పరిశీలించిన జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** చింతారెడ్డిపాలెంలో అసంపూర్తిగా వున్న అంగన్ వాడీ భవన పనిని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. అసంపూర్తిగా వున్న అంగన్ వాడీ భవనం కొరకు రూ.10లక్షలు జిల్లా ప్రజా పరిషత్ ద్వారా విడుదల చేశామని తెలిపారు. అంగన్‌వాడీ భవనంలో విద్యుద్దీకరణ, మరుగుదొడ్లను నిర్మించుట, ప్రహరీగోడ నిర్మాణపు పనులు పరిశీలించి నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించడమైనది. అసంపూర్తిగా వున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అంగన్ వాడీ భవనం వాడుకలోకి తీసుకొని రావాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది కాంట్రాక్టరు పాల్గొన్నారు.

## వెంగమాంబ పేరంటాలతల్లి 16 రోజుల పండుగ



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న ఈ వేంగమాంబ పేరంటాల తల్లి16 రోజుల పండుగ వైభవంగా జరిగింది. గత నెల 15వ తేదీన ప్రారంభమై 19వ తేదీకి మూసిన ప్రధాన ఉత్సవాలు జరిగి గురువారంకు 16 రోజులైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ ఈవో ఉషశ్రీ ఆధ్వర్యంలో ఈ వేడుకను వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి విశ్వాసాలతో ఉదయం నుండే ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అలాగే ప్రధాన ఉత్సవానికి బండ్లు కట్టలేని భక్తులు 16 రోజుల పండుగకు బండ్లు గట్టి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారిని కనులారా దర్శించి కాయ కర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను ఆలయధర్మ కర్త సురేష్ బాబు, వారి సభ్యులు పర్యవేక్షించారు.

## వెంగమాంబ సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు/ వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు సేవలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తరించారు. శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ముగిసి 16రోజుల పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏర్పాట్లపై అధికారులు కమిటీ సభ్యులతో మాట్లాడారు. వరికుంటపాడు మండలం కాకుల వారి పల్లె నివాసి మధువన్ గ్రూప్ హెూటల్స్ అధినేత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తమ చేతుల మీదుగా భోజనాన్ని వడ్డించారు. క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు కరచాలం చేస్తూ అభివాదం చేశారు. చిన్నారుల కోలాట నృత్యాన్ని కనులారా తిలకించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, దుత్తలూరు మండల నాయకులు, ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు.

# కత్తులతో బెదిరించి డబ్బు అపహరించిన కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** చెడు వ్యసనాలకు బానిసలై మద్యానికి అలవాటు పడి.. జనసంచారం తక్కువగా ఉండే సమయంలో ఒంటరిగా ఉన్న ప్రజలను కత్తులతో బెదిరించి డబ్బు అపహరించే ఇద్దరు నేరస్తులను వేదయపాలెం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే 25-06-2025న వనంతోపు సెంటర్ హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డు పక్కన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆన్సర్ అను వ్యక్తిని ముద్దాయిలు తాము రౌడీ లము అని చెప్పి కత్తులు చూపించి చంపుతామని బెదిరించి అతని వద్ద నుండి వెయ్యి రూపాయలు తమ ఫోన్ పేలోకి వేయించుకున్న కేసులో రాబడిన ఫిర్యాదు మేరకు వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ముద్దాయిలు గల్లా విక్సన్ (24) కొండయపాలెం, గిద్దలూరు గోవర్ధన్ (గోవా) (25)



కొండయపాలెం వ్యక్తులుగా ఈ ముద్దాయిలు వేదయపాలెం స్టేషన్ పరిధిలో పలు నేరాలలో జైలుకు వెళ్లిన పాత నేరస్థులుగా, రౌడీషీటర్‌గా గుర్తించి గురువారం ముద్దాయిలను పడారుపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద పట్టుకొని విచారించగా వారు నేరాన్ని ఒప్పుకొనగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక కత్తి, ఒక ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కి పంపినట్లు అదేవిధంగా ఇటువంటి నేరాలకు పాల్పడితే పోలీసులు వెంటనే వారికి తగిన గుణపాఠం చెప్పగలరని వేదయపాలెం సీఐ కె.శ్రీనివాసరావు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం డిఫారం పట్టాలుగా ఇచ్చిన రైతులకు చెందిన భూములను శాశ్వతపట్టాలుగా (ఫ్రీహోల్డ్) మార్చగా నేటి ప్రభుత్వం వాటి ప్రక్రియను నిలిపివేసిందని, దాంతో పలువురి ఆశలు అడియాశలై నిరుత్సాహంగా ఉన్నారు. ఆ ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు రెండేళ్ళ కితం ఈ సర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి 2023లో ఫ్రీహోల్డ్ చేయబడినదని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రీహోల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వత పట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెంది ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విధానంలో గత ప్రభుత్వం అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందని, పలువురి డిఫారం భూములను స్వాహా చేశారని, తదితర కారణాలతో ఈ ప్రభుత్వం నిలిపివేసిందని చెబుతున్నారు. కానీ సక్రమంగా అర్హులకలిగి డిఫారం పట్టాలు పొంది గత ప్రభుత్వంలో ఫ్రీహోల్డ్ అని సర్టిఫికేట్లు ఇవ్వబడిన నిజమైన రైతులకు ఈనిబంధనలు వర్తింపజేయాలని కోరుతున్నారు. గతంలో ఇచ్చిన ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లుతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళితే ప్రభుత్వం నిలిపివేసిందని, ఈ భూములు రిజిస్ట్రేషన్ కాజాలవని చెబుతున్నారు. ఇటీవల ఈ విషయమై ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఓ సమావేశం నిర్వహించినా ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం లభించలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి సక్రమంగా ఉన్న ఫ్రీహోల్డ్‌పొందిన భూములు రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# సుప్రీంకోర్టుకు రైతులు వెళ్తే.. కృష్ణపట్నం పొలాలు రైతులకు స్వాధీనం

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం రైతులు సుప్రీంకోర్టుకు వెళ్లి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తే సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రానికి కోల్పోయిన భూములు తిరిగి రైతులకు స్వాధీనం అవుతాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు అన్నారు. గురువారం కృష్ణపట్నం రిలయన్స్ భూములను ఆ సంఘం నాయకులు శ్రీరాములు, రాజగోపాల్ రెడ్డి, నక్క రాదయ్య, వ్యవసాయ కూలీలు సందర్శించారు. బీడుపడి ఉన్న భూములు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తదుపరి సీపీఎం పార్టీ కార్యాలయంలో




మాట్లాడా రు. దాదాపు 15 సంవత్సరాల క్రితం కృష్ణపట్నం రైతుల నుంచి వేలాది ఎకరాల భూములు తీసు కొని ప్రాజెక్టు నిర్మాణం చేపట్ట కుండా ఉన్న యాజ మాన్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకో వడం లేదన్నారు. రైతుల మంచితనం వల్ల భూములు నిరుపయోగంగా ఉన్నట్లు పేర్కొ న్నారు. రైతుల సమస్యల పోరాటం చేస్తే భూములు చేతికి వస్తా యని రైతు సంఘం నాయకులు అన్నారు. కార్య క్రమంలో వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వం లోనే సుపరిపాలన : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సుపరిపాలన సాధ్యమైందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం నారికేల్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించింది. శాసనసభ్యులు సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తెలియజేసి



అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని శాసనసభ్యులు పేర్కొన్నారు. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అనేక పరిశ్రమలు నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాసులు రెడ్డికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన శ్రీనివాసన్ రెడ్డిని ఆశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. జూన్ 30వ తేదీ ఉద్యోగ విరమణ చేసిన శ్రీనివాసులురెడ్డి సేవలను పలువురు కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు గత 42ఏళ్లుగా విధుల పట్ల శ్రీనివాసులురెడ్డి కనబరిచిన క్రమశిక్షణను ప్రశంసించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీనివాసులు రెడ్డి ఆత్మీయ ఉద్యోగ విరమణ వేడుకల్లో శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ డెంగ్యూ వ్యాధి మాసోత్సవాలలో భాగంగా గురువారం రాపూరు మండల పరిషత్ అధికారి వారి కార్యాలయం నందు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ గురించి దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రమీల రాజకుమారి, డాక్టర్ సూర్య ధర్మేంద్ర, రాపూరు కో లోకేటెడ్ వైద్యాధికారి డాక్టర్ భాను, రాపూరు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## టీడీపీ సాంస్కృతికవిభాగం అధ్యక్షుడుగా నాగులూరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుగా నాగులూరు చిన్నబ్బయ్య నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడుగా పఠాన్ చాంద్‌బాషా, రావులగురవయ్య, ప్రధానకార్యదర్శిగా నందవరం ప్రసాద్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శు లుగా కె.చినచిన్నోడు, భూలోక పెంచలయ్య, ఇ.మెర్విన్, కార్యదర్శులుగా కావాటి కీర్తి, కిన్నెర నరశింహరావు, కోశాధికారిగా ఒంటేరు మల్లికార్జునలు నియమితులయ్యారు. తెలుగుదేశం అధిష్టానం ఆదేశాలతో ఈ కమిటీని నియమించారు. తమవంతుగా కళల అభివృద్ధికి, ప్రోత్సాహానికి, కళాకారుల సంక్షేమానికి కృషిచేస్తామని, పార్టీని బలోపేతం చేస్తామని అధ్యక్షుడు చిన్నబ్బయ్య పేర్కొన్నారు.

## జాతీయ సదస్సులో పాల్గొన్న డిప్యూటీ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** హర్యానా రాష్ట్రం మానసర్‌లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ, గురుగ్రామ్ వద్ద గురు, శుక్రవారాల్లో జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధుల జాతీయ స్థాయి సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్ ఇంతియాజ్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సు హర్యానా శాసనసభ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ ఆహ్వానంతో ప్రారంభమైంది. కార్యక్రమాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్, భారత గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు అండ్ పవర్ మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.

# సోమశిల అడవుల్లో అదృశ్యమైన ఇద్దరు వ్యక్తులు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల సమీపంలోని అడవుల్లో ఒక గుడిలో దర్శనానికి వెళ్ళిన ఇద్దరు వ్యక్తులు తిరుగుప్రయాణంలో దారితప్పారో, లేక ఏదేని ప్రమాదం సంభవించిందో కానీ ప్రత్యేకబృందాలు గాలిస్తున్నా గురువారం సాయంత్రం వరకు ఆచూకి లభ్యం కాలేదు. వారు తప్పిపోయి వారం రోజులు గడవగా ఎక్కడో దారి తప్పి ఉంటారు, వచ్చేస్తారని అందరూ భావించారు. కానీ ఇప్పటివరకు లభ్యం కానందున అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి. మనుబోలు మండలం నాయుడుపల్లికి చెందిన రత్నయ్య నాయుడు, సుబ్బానాయుడు అనే వ్యక్తులు సోమశిల సమీపంలోని శ్రీ మల్లెంకొండేశ్వరస్వామి ఆలయంలో దర్శనానికి వచ్చారు. చిలకలమర్రి నుండి నాలుగు కిలోమీటర్లు అడవిలో ఆలయం వద్దకు వెళ్ళాల్సి ఉండగా వారు అక్కడకు చేరుకొని స్వామిని దర్శించుకొని తిరుగుపయనమయ్యారు. సాయంత్రం వరకు రాకపోగా బంధువులు ఆందోళనకు గురై మర్నాటివరకు చూసినా రానందున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసమాచారం అందుకున్న రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెంటనే స్పందించి పోలీస్, రెవిన్యూ, అటవీ అధికారులతో మాట్లాడారు. వెంటనే గాలింపుచర్యలు చేపట్టాలని, వారిని సురక్షితంగా తీసుకురావాలని ఆదేశించారు. దాంతో హుటాహుటిన ఆత్మకూరు, నెల్లూరు రూరల్ డిఎస్‌పిల పర్యవేక్షణలో సోమశిల, పొదలకూరు ఎస్ఐలు, సిబ్బంది, రెవిన్యూ, అటవీ సిబ్బంది బృందాలుగా అడవిలో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాంతాల వారీగా వారు గాలిస్తున్నారు. వారితోపాటు ఆ ఇద్దరి కుటుంబసభ్యులు కూడా గాలిస్తున్నారు. కానీ ఫలితం లేకపోయింది. గల్లంతయిన వ్యక్తుల ఆచూకి లభ్యం కాలేదు. దాంతో బంధువుల్లో, జనాల్లో పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అడవుల్లో ఎర్రచందనం విరివిగా ఉంటుందని, తమిళనాడు కూలీలు అధికంగా మకాం వేసి ఉంటారని, ఈవ్యక్తులు వారి వివరాలు తెలుసుకునే గూడాచారుల్లా వచ్చారన్న సందేహంతో ఏదేని హాని తలపెట్టి ఉంటారేమోనన్న సందేహంతో పాటు ఇటీవల ఈ అడవుల్లో పులుల సంచారం కూడా ఉందని, వాటిభారిన పడిఉంటారేమోనని సందేహిస్తున్నారు. అదీగాక వారం రోజులు గడవడంతో వారు దారితప్పి అడవుల్లో దూరంగా వెళ్ళి ఉంటారని, అన్నపానీయాలు లేక, అడవిలో ఎలాంటి ఆహారం లభించే పరిస్థితి లేక అసువులు బాసి ఉంటారనే సందేహం కూడా వ్యక్తమవుతుంది. ఏదేమైనా వారంరోజులపాటి ఈఅడవుల్లో ప్రాంతాల వారీగా, లోయప్రాంతాల్లో నిశితంగా గాలింపు చర్యలు చేపట్టిన అధికారిక బృందాలు ఇక వారు లభించడం కష్టతరమనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దైవదర్శనం కోసం వచ్చిన ఇద్దరు వయసుమీరిన భక్తులు ఈవిధంగా గల్లంతుకావడం ఆత్మకూరు ప్రాంతంలో సంచలనంగా, చర్చనీయాంశంగా ఉంది. మరి ఫలితాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

# విద్యుత్‌శాఖలో నాలుగవవంతు సిబ్బంది కొరత

## ● పట్టించుకోని ప్రభుత్వాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌లో నాలుగవ వంతు సిబ్బంది లేకుండా ఏళ్ళతరబడి కాలం గడిచిపోతుండగా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ డివిజన్‌లో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలున్నాయి. ఈఈ, డీఈలు ఉండగా మిగతా క్యాడర్లలో మొత్తం 321మందికిగాను 237మంది పనిచేస్తుండగా 84ఖాళీలున్నాయి. ఈఖాళీలు ఈనాటివి కావు, దాదాపు దశాబ్దకాలంగా ఉన్నట్లుగా పరిశీలనలో వెల్లడవుతుంది. ఈరెండు నియోజకవర్గాల్లో విద్యుత్ శాఖాపరంగా 9 సెక్షన్లున్నాయి. మొత్తం 11మంది ఏయిలకుగాను కేవలం ముగ్గురే పనిచేస్తుండగా 8ఖాళీలున్నాయి. ఐదుమంది జేఏవో పోస్టులకుగాను ఒక్కరు పనిచేస్తుండగా నాలుగు ఖాళీలున్నాయి. ఒక సీనియర్ అసిస్టెంట్, 7 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏఎల్ఎంపోస్టులు 38కుగాను 17మంది పని చేస్తుండగా 21ఖాళీలున్నాయి. జెఎల్ఎం పోస్టులు 61కుగాను 23మంది పనిచేస్తుండగా 38ఖాళీలున్నాయి. గ్రేడ్2 జెఎల్ఎం పోస్టులు 84కాగా 79మంది పనిచేస్తుండగా ఐదు ఖాళీలున్నాయి. ప్రజలకు అత్యంత నిత్యావసరమైన విద్యుత్‌శాఖలో ఇంతమంది ఉద్యోగాల ఖాళీలుండగా అందరికి సక్రమంగా సేవలందించడం సాధ్యమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది, అధికారులు సరే ఉన్నవారితోనే ఏదో కాలం గడిపేస్తున్నారు. కానీ సమృద్ధిగా దామాషాప్రకారం ఉద్యోగులు లేకుండా ఏళ్ళతరబడి ఖాళీలు పెట్టుకొని ఇంతటి ప్రాధాన్యతాశాఖలో ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే ఇన్ని ఖాళీలున్నా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరి ఏమైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

**బకాయిలు 50.33కోట్లు :** ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌పరిధిలో విద్యుత్ బకాయిలు 50.33కోట్ల రూపాయలు పేరుకుపోయి ఉన్నాయి. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయన్నది అందరికీ తెల్సిందే. మొత్తం 50.33కోట్ల రూపాయలు బకాయిలు కాగా ప్రభుత్వపరంగానే 40.9కోట్లు బకాయిలున్నాయని అధికారులు చెబుతున్నారు. అధికంగా పంచాయతీల, మున్సిపాలిటీల త్రాగునీటి పథకాలు, వీధి దీపాలతో అధికమొత్తంలో బకాయిలు పేరుకుపోయాయ యని, 49.9కోట్లు బకాయిలుండగా ఇటీవల 9కోట్లు వసూలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఇక ఇంతపెద్దమొత్తం ఎప్పటికి వసూలు అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి. ప్రభుత్వమే పంచాయతీల త్రాగునీటిపథకాలు, వీధిదీపాలకు విద్యుత్ బిల్లులు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అధికంగా గ్రామీణప్రాంత చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు తక్కువగా ఉంటాయని, ప్రభుత్వం ఈవిషయం ఆలోచించాలని, కూడా కోరుతున్నారు. ప్రవేటు వినియోగదారులకైతే నిర్ణీతగడువులోగా విద్యుత్‌బిల్లులు చెల్లించకుంటే విద్యుత్‌సరఫరా నిలిపివేస్తుంటారు. మరి అలాంటపుడు ఇంకా 9.3కోట్లు బకాయిలు ఆశ్చర్యకరంగా కన్పిస్తోంది, ఏదేమైనా ప్రభుత్వం పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలనేది పలువురి అభిప్రాయంగా ఉంది.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలకు అందజేయబడ్డ నోటు పుస్తకాలను డి.సి.పల్లి ప్రాథమిక పాఠశాల, చుంచులూరు, కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలల నందు జరిగిన కార్యక్రమాలలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు ద్వారా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, అందులో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలలోని ప్రాథమిక తరగతుల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామనీ, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, విజయభాస్కర్, రవీంద్ర, ట్రస్టు సభ్యులు శేషారెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్వీ రమణయ్య, రవీంద్ర కుమార్, యానాదిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఈశ్వర్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతకి నివాళి : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాయలసీమ కాపు విమోచన సమితి అధ్యక్షులు, టీడీపీ నేత వెలిశెట్టి శ్రీహరి రాయల్ మృతి చెందారన్న విషయం తెలుసున్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గురువారం ఉస్మాన్ సాహెబ్ పేటలోని అయన నివాసానికి చేరుకొని పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నమ్ముకున్న వారికి టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గత కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# ఉత్తర క్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 13వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు తుమ్మల రామిరెడ్డి వారి అమ్మ ఉత్తర కార్యక్రమం వారి స్వగృహమైన రాఘవేంద్ర నగర్‌లోని జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మరియు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరై తుమ్మల నారాయణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దాలి కొండయ్యకు నివాళి : మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 31వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మద్దాలి కొండయ్య మరణించారు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతోకొద్ది సెపు మాట్లాడి మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. వాళ్ళ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వార్డు ఇన్‌చార్జ్ ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మొహరం వేడుకలు

## ▶ ఖాజానగర్ పీర్ల చావిడిలో పీర్లు కొలువు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలో పీర్ల కొలువు మొహరం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏడవ రోజు పట్టణంలోని ఖాజా నగర్ పీర్ల చావిడిలో పీర్లను కొలువు తీర్చారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమరాల వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పీర్లను ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఖాజా నగర్ యువత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# ఓ సారూ.. మమ్మల్ని కూడా చేర్చుకోరూ..



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అంటూ వీఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలోని పాఠశాలలో అవకాశం కల్పించమంటూ బిక్షాటన చేసుకునే ఇద్దరు బాలురు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌ను అభ్యర్థించడం అందరినీ ఆలోచింపజేసింది. వీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఇటీవల ప్రారంభమైన తరగతుల నిర్వహణను పర్యవేక్షించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గురువారం ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ప్రిన్సిపల్, ఇతర ఉపాధ్యాయులతో కమిషనర్ మాట్లాడుతూ ఉండగా రోడ్ల వెంట బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇద్దరు బాలురు పాఠశాల ప్రాంగణంలో ప్రవేశించి నేరుగా కమిషనర్ వద్దకు చేరుకొని చేతులు కట్టుకొని దీనంగా నిలబడ్డారు. 'మాలాంటి వాళ్లకు కూడా చదువు చెప్తారని బయట చెబుతుంటే విని ఇక్కడికి వచ్చాము సారూ.. మమ్మల్ని కూడా చేర్చుకోండి సారూ..' అంటూ కమిషనర్‌ని ప్రాధేయపడ్డారు. వారి మాటలకు చలించిన కమిషనర్ పిల్లలతో మాట్లాడుతూ.. 'మీలాంటి వారి ఉన్నతి కోసమే గౌరవ మంత్రి నారాయణ సార్ ఈ పాఠశాలను ఏర్పాటు చేసింది. మీకు తెలిసిన పెద్దవారిని తీసుకువచ్చి, మీకోసం రూపొందించిన మీ పాఠశాలలో నిర్భయంగా చేరండి.' అంటూ తన ఫోన్ నెంబరును తెల్ల కాగితంపై రాసి, పిల్లల చేతికి అందించి పంపించారు. అనంతరం ప్రిన్సిపల్ ఇతర ఉపాధ్యాయులతో కమిషనర్ మాట్లాడుతూ.. పాఠశాలలో తరగతుల నిర్వహణ గురించి విచారించారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం కాస్త ఆలస్యంగా ప్రారంభమైనా కూడా సమర్ధవంతంగా 9వ తరగతి వరకు పోర్షన్‌ను పూర్తిచేసేలా ప్రణాళికలను సిద్ధం చేశామని వారు కమిషనర్‌కు వివరించారు.

# హౌసింగ్ విభాగం నిర్మాణ పనులను వేగవంతం చేయండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. గృహ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలకు అవసరమైన రవాణా సౌకర్యం, విద్యుత్ వీధి దీపాలు, తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ గృహాలను కేటాయించాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మరణించిన పక్షంలో వారి వారసులు, లేదా కుటుంబ సభ్యులకు గృహాలను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ మోహన్‌రావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ రహంతు జానీ, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల ఈఈలు, డీఈఈలు, ఏఈలు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడాలేని విధంగా పింఛన్ పంపిణీ చేస్తున్నాం

- విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు
- సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో, వ్యవస్థలను, విధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధికి ఆమడ దూరం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి సంక్షేమం వైపు మళ్లించిన విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామం బీసీ కాలనీ నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీకారం చుట్టారు. ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పింఛన్ పంపిణీ మన రాష్ట్రంలోనే జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు వేల పెన్షన్ 4వేల రూపాయలు, వికలాంగుల పెన్షన్ 6వేలు, డయాలసిస్ పేషెంట్లకు 15వేల రూపాయలు క్రమం తప్పకుండా ఒకటవ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అద్భుతమైన తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించి అక్క చెల్లెమ్మల కళ్ళలో ఆనందం చూసిన ప్రభుత్వం తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను బాగు చేయడమే కాకుండా, రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఏ ఇంటికెళ్లిన ఆడపడుచులు ఆనందంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని ఆహ్వానించి, మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం మీరు ప్రజాసేవకులు అంటూ ఆశీర్వాదాలు అందించారు. చిన్న చిన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిష్కారం మార్గాన్ని చూపారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురువారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నపరెడ్డి వెంగళరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు, చీదర్ల మల్లికార్జున, మండవ మధు, మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మల్లంపాటి గురవయ్య నాయుడు, మాదాల తిమ్మయ్య, అధికారులు ముఖ్య నాయకులు గ్రామ నాయకులు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.


సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


## ఉత్సవాల్లో భాగంగా రాజసూయ యాగం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం చప్పర ఉత్సవం ఘనంగా నిర్వించారు. రాత్రి రాజసూయ యాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పాలక మండలి సభ్యులు వారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## రంగనాథస్వామి ఆలయంలో తిరుమంజనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు శనివారం శ్రీ పెరియాల్వార్ల వర్ష తిరు నక్షత్రం (ఆని మాసం స్వాతి నక్షత్రం) సందర్భంగా ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి, శ్రీ పెరియాల్వార్లకు తిరుమంజనం సాయంత్రం 4.30 గంటలకు శ్రీ రంగనాథ స్వామి వారికి గరుడసేవ, శ్రీపీరియాల్వార్లకు గజవాహన సేవ పేట ఉత్సవం జరుగును అని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## అక్రమ మద్యం కేసులో..

# కాకాణికి జూలై 17 వరకు రిమాండ్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం నిల్వలు అక్రమంగా దాచి పెట్టారని నమోదైన కేసులో 8వ నిందితుడైన గోవర్ధన్ రెడ్డికి జూలై 17 వరకు రిమాండ్ విధిస్తూ నెల్లూరు ఎక్సైజ్ కోర్టు ఇన్‌చార్జ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నిషాద్‌నాజ్ షేక్ గురువారం ఉత్తర్వులు చేశారు. ఇందుకూరుపేట ఎక్సైజ్ పోలీసులు పిటి వారంటు మీద కాకాని గోవర్ధన్ రెడ్డిని ఎక్సైజ్ కేసులో నెల్లూరు ఇన్‌చార్జ్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ కోర్టులో గురువారం హాజరుపరిచారు. దీనిపై న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.